ప్రజా పోరాటాల యోధుడు.. సురవరం

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈశ్వరయ్య

..మెయిన్‌లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం, 19 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు

ఉల్లి రైతులను ఆదుకోవాలి..

- అసెంబ్లీలో ఎమ్మెల్యే చైతన్య ప్రస్తావన
- కిలో రూ.12 చొప్పున కొనుగోలుకు ఉత్తర్వులు

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: శాసనసభలో గురువారం కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి ఉల్లి పంట సాగు చేసిన రైతుల కష్టాలపై మాట్లాడారు. ఇటీవల జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉల్లి కిలో రూ.12 చొప్పున రైతుల నుంచి కొనుగోలు చేయాలని ఆదేశించిన విషయాన్ని సభలో ప్రస్తావించారు. ..మిగతా 2లో

కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం

- కడప ఎంపీ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాష్ట్రంలో కుటుంబ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం మహమ్మద్ ప్రవక్త జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణసర్కిల్‌లోని షాహి దర్బార్ రెస్టారెంట్ యజమాని ఆజమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషాతో ..మిగతా 2లో

ఆర్‌టీపీపీ చోరులపై ప్రేమ ఏల..!

- పాత ఇనుమును తరలిస్తున్నది ఎవరు ?
- వీరిని కాపాడుతున్న శక్తి ఏదో ?
- పోలీసులకు ఫిర్యాదు చేయాలన్న డిమాండ్

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: ఇక్కడికి సమీపంలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్‌టిపిపి) స్క్రాప్ (పాత ఇనుము) చోరులపై ఇక్కడి అధికారులకు ప్రేమ ఏల అంటూ కార్మిక వర్గం ప్రశ్నిస్తోంది. తాజాగా ఓ ట్రాక్టర్ ద్వారా పాత ఇనుమును తరలిస్తున్న నేపథ్యంలో గుర్తించిన అధికారులు ఈ వ్యవహారంలో బాధ్యులు టూ కొందరు ఎస్‌పిఎఫ్ సిబ్బందిపై చర్యలకు ఉపక్రమించి చేతులు దులుపుకున్నారన్న వాదన బలంగా వినిపిస్తోంది. నిజానికి పరిశ్రమలోనే పనిచేస్తున్న ఒకరిద్దరు కాంట్రాక్టు కార్మికులు ఈ వ్యవహారంలో పాత్రధారులని స్పష్టంగా తెలుస్తున్నప్పటికీ వారిపై ప్రేమ చూపడం వెనుక రాజకీయ ఒత్తిళ్ల కారణమా లేక అవినీతి దాగి ఉందా అనే చర్చ ఊపందుకుంది. పాత ఇనుము తరలిపోతున్న విషయాన్ని గతంలోనే 'విశాలాంధ్ర' వెలుగులోకి తీసుకువచ్చింది. ఆ ఒకరిద్దరే అని నాడే చెప్పడం జరిగింది. అయినప్పటికీ పరిశ్రమ అధికారులు విచారణ చేపట్టకపోవడం, చోరులను గుర్తించకపోవడం పట్ల అప్పట్లో విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా వీరు స్క్రాప్‌ను తరలిస్తుండగా వాహనం పట్టుబడింది. అయితే కలమల్ల పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదులు లేకపోవడంతో కేసు నమోదు కాలేదు. దీంతో చోరులు తిరిగి పాత ఇనుము తరలింపుకు సాహసిస్తారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో బలమైన శక్తి ఏదో చోరులకు అండగా నిలుస్తోందన్న అభిప్రాయాన్ని ..మిగతా 2లో

మధురం.. సీతాఫలం

విశాలాంధ్ర-పులివెందుల: ప్రకృతి సహజ సిద్ధంగా లభించే పండ్లలో సీతాఫలం ఒకటి. సమయం సందర్భంగా రావడంతో అవి మార్కెట్‌కు చేరాయి. గతంలో అడవులు, కొండ ప్రాంతాలలో సీతాఫలం పండ్లను తీసుకొచ్చి విక్రయించేవారు. ఇప్పుడు సాగు కూడా చేపడుతున్నారు. వీటిని మధురఫలం, రామాఫలం అని కూడా పిలుస్తారు. ప్రకృతి ప్రసాదించిన పండ్లలో సీతాఫలం ఒక ప్రత్యేక స్థానం సంపాదించింది. శరదృతువుతో అడవుల గుండా పల్లెల చెరగని గుర్తుగా కనిపించే ఈ పండు, నేటి మార్కెట్లలో వినియోగదారులను ఆకర్షిస్తోంది. పచ్చటి ముళ్లతో కూడిన తొక్కలో దాగి ఉండే తెల్లటి గుజ్జు, తీపి రుచితో అందరినీ అలరిస్తుంది.

అడవుల నుంచి సాగు పొలాల దాకా ప్రయాణం

ఒకప్పుడు కొండల్లో, అడవుల్లో సహజసిద్ధంగా పెరిగే చెట్లనుంచి సీతాఫలం సేకరించి పట్టణ మార్కెట్లలో అమ్మేవారు. వానాకాలం ముగిసిన తర్వాత పల్లెవాసులు గుత్తులు కట్టి పట్టణాలకు తీసుకెళ్లి విక్రయించేవారు. ఆ కాలంలో సీతాఫలం ఒక ప్రత్యేకమైన రుచికర పండుగా పరిగణించబడింది. కాలక్రమేణా రైతులు దీని ఆర్థిక ప్రాధాన్యతను గుర్తించి, సాగు పంటగా స్వీకరించారు. నేడు అనేక ప్రాంతాల్లో సీతాఫలం తోటలు విస్తరిస్తూ, రైతులకు అదనపు ఆదాయ వనరుగా నిలుస్తున్నాయి.

పోషక విలువలతో మెరిసే పండు

రుచికరమైన తీపి మాత్రమే కాదు, ఆరోగ్యపరంగా కూడా సీతాఫలానికి ప్రత్యేకమైన గుణగణాలు ఉన్నాయి. శరీరానికి శక్తినిచ్చే శక్తివంతమైన పోషకాలు ఇందులో లభిస్తాయి. విటమిన్ 'సి' సమృద్ధిగా ఉండటంతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియకు మేలు చేసి శరీరాన్ని ఉల్లాసంగా ఉంచే లక్షణాలు దీనిలో సమృద్ధిగా ఉన్నాయి. గింజలు వేరే ఉపయోగాలకూ పనికివస్తాయి. కాబట్టి వైద్యపరంగానూ ఈ పండు ప్రాధాన్యత పొందింది.

మార్కెట్లలో కొనుగోలు ఉత్సాహం

సమయం రావడంతో ప్రస్తుతం మార్కెట్ల లో సీతాఫలం పండ్లు రాక మొదలైంది. తాజా పండ్ల కోసం విని యోగదారులు ఆసక్తి చూపుతున్నారు. పల్లెల నుంచి రైతులు తెచ్చిన పండ్లు బుట్టలతో, టోక్రిల తో మార్కెట్‌లో వరుసగా అమ్మకానికి కనిపిస్తున్నాయి. పిల్లల నుండి పెద్దలదాకా అందరూ ఈ సహజసిద్ధమైన తీపి రుచి కోసం ఎదురుచూస్తున్నారు.

రైతులకు ఆశాజనక పంట

ఇప్పటికే అనేక జిల్లాల్లో రైతులు సీతాఫలం సాగు విస్తరిస్తున్నారు. తక్కువ పెట్టుబడితో పెరుగుతుండటమే కాకుండా మంచి ధర లభించడం రైతులకు ఉత్సాహాన్నిస్తోంది. మార్కెట్‌లో డిమాండ్ ఎప్పుడూ ఉండే ఈ పండు, రైతులకు ఆర్థికంగా తోడ్పడుతూ, విని యోగదారులకు సహజమైన తీపి రుచిని అందిస్తోంది. సంక్షేపంగా, ఒక పండు అడవుల్లో మాత్రమే లభ్యమైన సీతాఫలం, నేడు రైతుల శ్రమతో సాగు పొలాల నుంచి మార్కెట్ల దాకా చేరి ప్రజల భోజనపాత్రలో స్థానం సంపాదించింది. రుచి, ఆరోగ్యం, ఆదాయా నికి ప్రతీకగా నిలుస్తూ సీతాఫలం ప్రాధాన్యతను కొనసాగిస్తోంది.

బార్లు లాటరీ పద్ధతిలో కేటాయింపు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన 2బార్లకు గాను మదనపల్లిలో 1, రాయచోటిలో 1బార్‌కు గురువారం ఉదయం 8గంటలకు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేందర్ సమక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ హాల్ నందు లాటరీ డ్రా తీయబడింది. ఇందులో మదనపల్లి బార్ గౌత ప్రేమకు, రాయచోటి బార్ కేడం.లక్ష్మయ్యకు లాటరీ పద్దతిలో కేటాయించారు. పీలేరు బార్ కు తగినన్ని దరఖాస్తులు రానందున లాటరీ నిర్వహించలేదు. ఈ కార్యక్రమంలో ఎక్సయిజ్ డిప్యూటీ కమీషనర్ కడప జయరాజు, డిపిఈవో జి.మధుసూదన్, ఏఈఎస్ జోగేంద్ర, సిఐలు గురుప్రసాద్, భీమలింగ, ఎక్సయిజ్ సిబ్బంది, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

లాటరీ ద్వారా 7బార్ల ఎంపిక

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: కడప జిల్లాలో రినోటిఫికేషన్ ప్రకారం 14బార్లకు గానూ 8బార్లకు అప్లికేషన్లు అందాయి. అందులో 7బార్లు అర్హత సాధించగా, ఇవాళ కడప కలెక్టరేట్ నందు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ సమక్షంలో పారదర్శకంగా లాటరీ ప్రక్రియ నిర్వహించబడింది. ఈ లాటరీ ప్రక్రియలో 7మంది అర్హత సాధించిన అప్లికెంట్స్‌కి లాటరీ ద్వారా బార్లను కేటాయించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి రవికుమార్, అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులతో పాటు బాధ్యతలు మనవే

- జాతీయ సెమినార్లో వైవియూ రిజిస్టర్ ఆచార్య పద్మ

విశాలాంధ్ర-కడప వైవీయూ: పౌరుల కోసం రూపొందించిన భారత రాజ్యాంగం దేశంలోని ప్రజలందరికీ అర్థమయ్యే సరళమైన భాషలో పదబంధాలను తీసుకువచ్చేందుకు కృషి జరగాలని యోగివేమన విశ్వవిద్యాలయం కుల సచివులు ప్రొఫెసర్ పి.పద్మ పేర్కొన్నారు. భారత ప్రభుత్వ కమీషన్ ఫర్ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ టెర్మినాలజీ(సి.ఎస్ టి.టీ) విద్యా మంత్రిత్వ శాఖ, ఉన్నత విద్యా శాఖ, న్యూఢిల్లీ ,వైవీయూ అకడమిక్ అఫైర్స్ ఆధ్వర్యంలో "75 సంవత్సరాల భారత రాజ్యాంగం సాంకేతిక పదజాలంపై 2 రోజుల జాతీయ సదస్సు "ప్రారంభ సభ గురువారం వైవీయూలోని న్యూ అడ్మినిస్ట్రేషన్ భవనంలోని అన్నమాచార్య సెనేట్ హాల్లో నిర్వహించారు. వైవియు రాజకీయ శాస్త్రం ప్రజా పరిపాలన విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, నేషనల్ సెమినార్ లోకల్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. రవీంద్ర సతీష్ బాబు అధ్యక్షత వహించగా రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ మాట్లాడుతూ ప్రతి పౌరుడికి రక్షణ కల్పించే రాజ్యాంగాన్ని వారికి అర్థమైన భాషలో చదువుకునేంతా సరళమైన విధానం లోకి తీసుకొస్తున్న సిసిటిటిని అభినందించారు. వైవీయూ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల అత్యున్నత గౌరవం ప్రేరణ కలిగి ఉన్నామన్నారు. ప్రాథమిక హక్కుల గురించి ప్రతి ఒక్కరూ ప్రశ్నిస్తారు కానీ బాధ్యతల గురించి ఆలోచించకపోవడం బాధాకరమన్నారు. ముఖ్య వక్త న్యూఢిల్లీ జామియా మిలియా ఇస్లామియా రాజకీయ శాస్త్ర విభాగం, ఫ్లోరిడా సోషల్ సైన్సెస్ ప్రొఫెసర్ నవేద్ జమాల్ కీలకోపన్యాసం చేస్తూ... భారత రాజ్యాంగాన్ని అర్థం చేసుకునేలా అన్ని భాషల సాంకేతిక పదజాలం సీసీటీ రూపొందిస్తుందన్నారు. త్రి భాషా సూత్రాన్ని అనుసరించి సాంకేతిక పరిభాషను విస్తృతంగా విద్యార్థుల వద్దకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల్లోని యూనివర్సిటీల నుంచి ప్రొఫెసర్లు, అధ్యాపకులు స్కాలర్లు హాజరయ్యారు.

ఉల్లి రైతులను ఆదుకోవాలి..

మొదటి పేజీ తరువాయి

ఉల్లి కొనుగోళ్ల జాప్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తెచ్చారు. వెంటనే ఉల్లి దిగుబడుల కొనుగోలుకు ఆదేశాలుఇవ్వాలని సంబంధిత మంత్రిని అభ్యర్థించారు. విక్రయాలకు ఉత్తర్వులు.. ఉల్లి రైతులు తమ దిగుబడులను ఏ విధమైన గుర్తింపు కార్డు లేకున్నా జిల్లాలోని అన్ని రైతు బజార్లు, మార్కెట్ యార్డు లకు నేరుగా వచ్చి కిలో రూ.12 ప్రకారం అమ్ముకోవచ్చునని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చినట్లు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.. ఉల్లి రైతుల సమస్యను శాసనసభ వేదికగా ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఉల్లి కొనుగోళ్లకు మార్గం సుగుమం చేసిన ఎమ్మెల్యే చైతన్యకు ఈ సందర్భంగా సదరు కర్షకులు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం

మొదటి పేజీ తరువాయి

పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత మత గురువు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి రాష్ట్ర పాలనపై తీవ్ర విమర్శలు చేస్తూ రాష్ట్రంలో పాలన పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని, కూటమి ప్రభుత్వం ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయడం లేదన్నారు. రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, గ్రామ సచివాలయ వ్యవస్థను పూర్తిగా నిర్వీరం చేశారని ఆరోపించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా యూరియా ఎరువులు అందడం లేదని, సకాలంలో ఎరువులు అందక రైతులు నష్టపోతున్నారన్నారు. గ్యాంబ్లింగ్, పేకాట, జూదాలను కూటమి నాయకులే నడిపిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత మరిచిందని విమర్శించారు. అంతేకాక మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దారుణమని, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మత గురువులు, ముస్లిం ప్రముఖులు, పలువురు వైసీపీ నేతలు, కార్పొరేటర్లు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిదులు పాల్గొన్నారు.

ఆర్‌టీపీపీ చోరులపై ప్రేమ ఏల..!

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రాంత కార్మికులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్‌టిపిపి ఉన్నతాధికారులు పాత ఇనుము తరలింపు వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేయడం ద్వారా దాని వెనుక ఉన్న పాత్రధారులు, సూత్రధారులు ఎవరో నిగ్గు తేల్చాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. ఈ అంశంలో ఎస్‌పిఎఫ్ సిబ్బందిపై మాత్రమే చర్యలు చేపట్టి చోరులను వదిలి వేయడం ఎంతవరకు సబబన్న ప్రశ్న ఉదయించక మానదు. ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్న వారిపై చట్టపర కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా పరిశ్రమలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడకు ఎంపికైన కారం పల్లె విద్యార్థులు

విశాలాంధ్ర-రాజంపేట: రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడకు రాజంపేట మండలం పెద్దకారం పల్లె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు గురువారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర తెలిపారు. జిల్లా నుండి క్రీడా పోటీల్లో అండర్ 14 విభాగంలో 8వ తరగతి విద్యార్థిని వరదరాజు వర్షిత, అండర్ 17 విభాగంలో 10వ తరగతి విద్యార్థి కడుమూరి మిధున్ వర్మ రగ్బీ క్రీడలో రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారని తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ పార్థసారథి, ఉపాధ్యాయుడు సుబ్బరాయుడు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-వేంపల్లి: జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలంటే ప్రతి విద్యార్థి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటిలకు ఎంపికైన విద్యార్థులకు బహుమతుల ప్రదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉర్దూ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం సంతోషకరమని చెప్పారు. చదువులో, ఆటలలో ప్రతి విద్యార్థిని ముందు ఉండాలని కోరారు. ఉర్దూ పాఠశాలకు ఆటస్థలం లేక పోయిన 5మంది విద్యార్థులు ఆటలలో రాణించడం సంతోషకరమని చెప్పారు. జీవితంలో చదువుతో పాటు క్రీడల్లో అనేది కూడ ముఖ్యం అన్నారు. పంచాయతీ కార్యదర్శి నాగభూషణంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌లు, టిడిపి మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, జబిబుల్లా, పీరా సాహెబ్, వేమా కుమార్, వైసీపీ సేవా దల్ అధ్యక్షుడు షేక్ రఫీ, వార్డు నెంబర్ షేక్ ఉమర్, ఉర్దూ పాఠశాల హెచ్‌ఎం ప్రసాద్, పిఇటి షాహీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ వైఖరి సరికాదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు ఆర్థికపరమైన డిమాండ్ల సాధన కొరకు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ భాష పిలుపునిచ్చారు. కడప రీజినల్ కన్వీనర్ అబ్దుల్ వాజిద్ అధ్యక్షతన కడప రీజియన్ సమావేశం వినయ విధేయ రామ రాజు ఎస్‌టియు భవన్‌లో నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులను ఆర్థికపరమైన అంశాల హామీ అమలు విషయంలో వంచనకు గురి చేయవద్దని ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం వలె నేటి ప్రభుత్వం కూడా ఉద్యోగ ఉపాధ్యాయులను మోసపుచ్చుతోందని సంవత్సరం క్రితం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఎంప్లాయ్ వెల్ఫేర్ స్కీమ్స్ వీటిని అమలు చేయలేదని 12వ పిఆర్సి అమలు ఇప్పటికే రెండు సంవత్సరాలు ఆలస్యం జరిగిందని కానీ మధ్యంతర భృతి ప్రకటననే చేయలేదని ఇప్పటికి నాలుగు డిఏలు ఉద్యోగులకు ఈ ప్రభుత్వం బకాయి ఉందని 20 వేల కోట్లకు పైగా బకాయిలు ఇంకను చెల్లించవలసి ఉందని కానీ ఎటువంటి ఆశాజనకమైన పరిస్థితులు పాలక పక్షం వైపు నుంచి కనిపించడం లేదని కాబట్టి అక్టోబర్ నెలలో ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాల సాధనకై రాష్ట్ర సంఘ పిలుపుమేరకు ఉద్యమ కార్యాచరణ కు దిగుతామని అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ రవిశంకర్ రెడ్డి, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి. జిల్లా ముఖ్య నాయకులు బాబు పద్మాకర్, మహబూబ్ బాషా, జిల్లా నాయకులు రాజేంద్ర. జయరామ్, వెంకటసుబ్బయ్య, ఫక్రుద్దీన్ రాజ గోపాల్ రెడ్డి నగర ప్రధాన కార్యదర్శి, సంజీవ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పుట్టా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మశానాల రూపకల్పన

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని పరిధిలో రేకలకుంట పంచాయతీ ఉన్న గ్రామాల వారీగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రాంతీయ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన స్మశానాల రూపకల్పన కార్యక్రమం గ్రామస్థాయిలో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ప్రజా సమస్యలను పరిష్కరించడమే కాక, ప్రాథమిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ఇటీవల రేకలకుంట ఎస్సీ కాలనీ స్మశానంలో పలు అభివృద్ధి పనులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో బి.మఠం టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెదేపా యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి సమన్వయంతో స్థానికంగా చర్యలు మొదలయ్యాయి. మొట్టమొదటగా స్మశాన పరిధిలోని కంప చెట్లను తొలగించగా, ఆ తరువాత భౌతిక వసతుల కల్పన, శాశ్వత నిర్మాణాల ఏర్పాటుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రేకలకుంట పంచాయతీ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వీర అభిమాని ఎమ్మెల్యే అనుచరుడు ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు నాగిపోగు మధు మాట్లాడుతూ స్మశానాలకు కూడా సమాన ప్రాముఖ్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపట్టడం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రజా సంకల్పానికి నిదర్శనం. ఈ తరహా పనులు గ్రామీణ ప్రాంతాల గౌరవాన్ని మరింత పెంచుతాయి అని అభిప్రాయపడ్డారు. ప్రజల మౌలిక సదుపాయాలపై దృష్టి సారించి, అభివృద్ధి పనుల్లో శ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్థానిక ప్రజల ఆయనకి ఎప్పుడు రుణపడి ఉంటామని ఏ ఎన్నికలు వచ్చినా ఈ పంచాయతీలో అధికంగా ఎస్సీలు ఉన్నారని తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా పనిచేస్తామని ఆయనకు హృదయపూర్వకంగా రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాజారత్నం, ఓబులేష్, మల్లేష్ అజయ్, ప్రకాష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

బికోడూరులో మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: వైఎస్ఆర్ కడప జిల్లా బి కోడూరు మండలం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వినీత్ కుమార్ రాజు. డాక్టర్ ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా స్వస్థనారి స్వశక్తి పరివార అభియాన్ మహిళల ఆరోగ్యం కోసం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి రితీష్ కుమార్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. బొజ్జ రోషన్న, మార్కెట్ యార్డు చైర్ పర్సన్ నారిశెట్టి సుప్రజ, టిడిపి మండల అధ్యక్షులు ఓకిలి రామచంద్రా రెడ్డి, రాష్ట్ర రైతు కార్యదర్శి ఓబుల్ రెడ్డి రమణా రెడ్డి, బిజెపి నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు రామ సుబ్బారెడ్డి. ఉట్టి శ్రీనివాసులు. నారిశెట్టి నాగేంద్ర. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమణాచారి. అసెంబ్లీ కో కన్వీనర్ పల్లంశెట్టి పండరి. వైద్యాధికారులు. డాక్టర్ వినీత్ కుమార్ రాజు. ఉదయ్ కిరణ్. వైద్యాధికారులు. బి కోడూరు మండల తాసిల్దార్. ఎంపీడీవో. సీఐ కృష్ణయ్య. ఎస్సై వెంకట సురేష్. అన్ని డిపార్ట్మెంట్ అధికారులు టిడిపి నాయకులు. బిజెపి నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

యూరియా అందుబాటులో ఉంచేందుకు ఎమ్మెల్యే కృషి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల పరిధిలోని పంచాయతీలోని పరిధిలో అన్ని గ్రామాలలో ఉన్న రైతులకు రైతు సేవ కేంద్రంలో ఎరువులు అందుబాటులో ఉంచేందుకు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల అన్ని కేంద్రాలలో రైతులకు కావాల్సిన యూరియాను అందించేందుకు జిల్లా అధికారులతో మాట్లాడడం జరిగిందని మండలానికి కావాల్సిన యూరియాను ఉంచేందుకు ఏర్పాట్లు చేశారని త్వరలో రైతు సేవా కేంద్రంలో ఎరువులు అందుబాటులో ఉండాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారని సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ యల్లటూరి సాంబశివరెడ్డి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తో కలిసి సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం కార్యాలయంలో రైతు సమస్యల పైన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న రైతు సమస్యల పైన సమావేశంలో చర్చించి రైతుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సాధిస్తున్నామని రైతు సమస్యల పైన శాసనసభ్యులు దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే బ్రహ్మంగారి మఠం మండలానికి కావాల్సిన యూరియాను రైతులకు అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయ అధికారుల ద్వారా నివేదికను డేటాను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరలో బ్రహ్మంగారి మఠానికి యూరియాను రైతులకు అందుబాటులో ఉంచుతామని ఎమ్మార్పీ రేట్ కే అమ్మే విధంగా చర్యలు తీసుకుంటున్నారని ప్రవేట్ ఎరువుల షాపుల యాజమాన్యాలు ప్రభుత్వ నియమించిన రేటుకే అమ్మకాలు జరిగే విధంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం డైరెక్టర్ చెవుల వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు మన్యం రవిశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు దెబ్బతిన్న వంతెనలు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలంలో కురిసిన భారీ వర్షాలకు చెరువులు కుంటలు ఉప్పొంగడంతో మండల వ్యాప్తంగా పలు వంతెనలు దెబ్బతినడంతో గురువారం తిమ్మసముద్రం గ్రామంలోని ఓటి చెరువు పూర్తిగా నిండి మొరవ సాగడంతో చిట్టేడు వంకపై ఉన్న వంతెనలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీనివలన పలు గ్రామాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దెబ్బతిన్న వంతెనలను తాహసిల్దార్ మెహబూబ్ చాంద్ పరిశీలించారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు.

చిరస్మరణీయుడు ఆర్ఆర్ఆర్

విశాలాంధ్ర-రామాపురం: ఉమ్మడి కడప జిల్లాలో వెనుకబడినప్రాంతమైన లక్కిరెడ్డిపల్లె ప్రాంత ప్రజల అభిమానాన్ని చెరగనిచిరస్మనీయునిగా నిలిచినవ్యక్తి రెడ్డప్ప గారి రాజగోపాల్ రెడ్డిని వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఆర్ రమేష్‌కుమార్ రెడ్డి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి 12వ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని హసనాపురం పంచాయతీలోని గొల్ల పల్లిలో రాజగోపాల్ రెడ్డి 12వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన రాయచోటి లక్కిరెడ్డిపల్లి నియోజవర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను మరవలేనవని కొనియాడారు నియోజవర్గంలో ప్రజలలో చెరగని ప్రజానికంలో చెరగని ముద్ర వేశారన్నారు. అనంతరం పప్పిరెడ్డి అమర్నాథ్ రెడ్డి అయోధ్య పురం కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గడికోట జనార్ధన్ రెడ్డి జెడ్పిటిసి మాసన వెంకటరమణ లక్కడిపల్లె మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి సర్పంచులు నాగభూషణ్ రెడ్డి, వెంకట్ రెడ్డి రామాంజులు ఆంజనేయులు మాజీ సర్పంచ్ రాజారెడ్డి వైసీపీ నాయకులు సుబ్బారెడ్డి ఎర్రం రెడ్డి చలమారెడ్డి నాగేందర్ రెడ్డి రంగారెడ్డి బాబు రెడ్డి వడ్డెర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఆంజనేయులు సయ్యద్ అమీర్ అజీమ్ శివయ్య శివకుమార్ దివ్య కుమార్ రెడ్డి వినోద్ రెడ్డి భార్గవ్ రెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

న్యూస్ రీల్

శ్రీరాంబాలాజీ ఆలయ చైర్మన్‌గా సిద్దులయ్య

విశాలాంధ్ర-సుండుపల్లి: మండలంలోని మచిరెడ్డిగారిపల్లె పంచాయతీ, చిన్నబిడికిలో వెలసివున్న శ్రీరాంబాలాజీ దేవస్థానం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్‌గా మాచిరెడ్డిగారిపల్లెకు చెందిన దేరంగుల సిద్దులయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిన్నబిడికి చెందిన చీకునాయక్‌ను ఉపాధ్యక్షులుగా, గోపాల్‌నాయక్ కోశాధికారి, గౌరవ అధ్యక్షులుగా ఏడు మంది సభ్యులను ఎన్నుకున్నారు. అలాగే చుట్టుపక్కల గ్రామములో 50మందికి పైగా ఆలయ కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది. దేవాలయం అభిరుద్ధికి అనునిత్యం జరిగే పూజా కార్యక్రమంలకు తమ వంతు సహాయ సహకారం అందించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

బీచ్ వాలీబాల్ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-నందలూరు: కమలాపురం మండలం పెద్దచప్పలిలో జిల్లా స్థాయిలో జరిగిన బీచ్ వాలీబాల్ పోటీలలో టోర్నమెంట్ కం సెలక్షన్స్‌లలో పాటూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన యేసు ప్రియ, సంధ్య అనే విద్యార్థినిలు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల హెచ్ఎం మాధవి లత పేర్కొన్నారు. విద్యార్థినులను తీర్చిదిద్దిన పిడి సుస్మితా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను అభినందించారు.

ఇప్పట్లలో "స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్"

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో గురువారం హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో డాక్టర్ ప్రసన్న కుమార్, డాక్టర్ గౌతమి అధ్యక్షతన స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, చిన్నారులు వృద్ధులు, మహిళలకు వైద్య పరీక్షలు చేపట్టారు. చిన్న పిల్లలకు టీకాలు (వాక్సినేషన్), గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు, బీపీ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

శ్రమదానం

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లెలో వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గురువారం శ్రమదానం చేశారు. "స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమంలో భాగంగా స్థానిక ' ఆయుష్మాన్ ఆరోగ్య మందిరి"లో పరిసరాలను పరిశుభ్రం చేసి గుంతలు తీసి మొక్కలు నాటారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్ర పరచారు. ఆవరణంలో వ్యర్థాలను, కంప చెట్లను తొలగించి గుంతలు తవ్వి మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్ సి మల్లేశ్వరమ్మ, సిహెచ్ఓ దేవి, వలంటీర్లు పాల్గొన్నారు.

గంగినేర్ ప్రాజెక్టుకు చేరుతున్న నీరు

విశాలాంధ్ర-రామాపురం: అర్ధ రాత్రి నుంచి రామాపురం మండలంలో కురిసిన వర్షాలకు రాచపల్లి పంచాయతీలో పరిధిలో ఉన్న గంగినేరు ప్రాజెక్టుకు వర్షపునీరు భారీగా చేరుతుంది. ఇంకా రెండు మూడు రోజుల పాటు వర్షం బాగా కురిస్తే మండలంలో చెరువులు నిండే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెరువులు బావిల్లోకి నీరు వస్తే పంటలు సాగు చేసుకోవచ్చని రైతులు తెలిపారు పశువులకు మేకలకు బర్రెలకు పశుగ్రాసం లేకుండా గ్రామ పరిధిలోని దొరుకుతుందని వారు అంటున్నారు ఈ వర్షంతో పది రోజులు పాటు భూమిలో తేమ ఆరకుండా ఉంటుందని మండలంలోని పలువురు రైతులు తెలిపారు.

ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర వచ్చేలా చూడండి

విశాలాంధ్ర-సిద్ధవటం: ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర వచ్చేలా చూడాలని సిద్దవటం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రవీంద్ర రెడ్డి ని జనసేన రాజంపేట సమన్వకర్త అతికారి కృష్ణ సూచించారు. మండలకేంద్రమైన సిద్దవటం సచివాలయంలో గురువారం జనసేన రాజంపేట సమన్వకర్త అతికారి కృష్ణ ను ఆటో డ్రైవర్లు కలిసి తమ గోడును చెప్పుకున్నారు. అనంతరం మండల కేంద్రమైన సిద్దవటం గ్రామంలో వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. అతికారి కృష్ణ మాట్లాడుతూ పురాతనమైన రంగనాథ స్వామి ఆలయం ఎండోమెంట్ పరిధిలో ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తున్నానన్నారు. ఆలయానికి పూర్వ వైభవం తీసుకొస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర-గాలివీడు: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని లక్కిరెడ్డిపల్లి సీఐ కొండారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆర్ఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఎస్సై రామకృష్ణతో కలసి సైబర్‌నేరాలు, మాధకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మొబైల్ ద్వారానే యనభై శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు, కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జయచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

మహిళలు బాలికలకు ఆరోగ్యరీత్యా అవగాహన

విశాలాంధ్ర-రామాపురం: గర్భవతులు తల్లులు, కిషోర్ బాలికలు ఆరోగ్యరీత్యా అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. రామాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం స్వస్తి వారి సాసక్ పరివార్ అభయాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్దేశం గర్భవతులు. తల్లులు. కిషోర్ బాలికల ఆరోగ్యరీత్యా అవగాహన మహిళలకు బాలికలకు ఆరోగ్యరీత్యా అవగాహన కల్పించడం ఆడవారు ఆరోగ్యంగా ఉండాలి వారి కుటుంబం సౌకర్యంగా ఉండాలి వాటితో పాటు 10. రకాల టెస్టులు కిషోర్ బాలికల ఆరోగ్య రీత్యా అవగాహన కలిపించామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆడవారు ఆరోగ్యంగా ఉండాలి వారి కుటుంబం సుఖంగా ఉండాలి అనే కార్యక్రమం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో రేఖ నాయక్, సూపర్వైజర్లు ఉమామహేశ్వరి. సుబ్బయ్య. కృష్ణ ఫర్. అంగన్వాడి సూపర్వైజర్లు సుజాత. అరుణకుమారి. శివ సుబ్బమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

భవిష్యత్తు పోరాట సభను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-సిద్దవటం: విజయవాడలో ఎంబికె విజ్ఞాన కేంద్రంలో అక్టోబర్ 12వ తేదీన జరగనున్న దశాబ్ద ఐక్యత భవిష్యత్తు పోరాట సభను జయప్రదం చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కడప జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సిద్ధవటంలోని ఎమ్మార్సీ వద్ద గురువారం భవిష్యత్తు పోరాట సభ గోడ పత్రాలను ఎంఆర్సి సిబ్బంది, పార్ట్ టైం ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. పోస్టర్ను ఎంఆర్సి గోడకు అతికించి వారు నిరసన తెలిపారు. జేఏసీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉపాధ్యాయులను ఇతర విభాగాల సిబ్బందిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ ఏర్పడి దశాబ్ది కాలం పూర్తయిన నేపథ్యంలో అక్టోబర్ 12వ తేదీన దశాబ్ద ఐక్యత -భవిష్యత్తు పోరాట సభను ఏర్పాటు చేస్తున్నారని, సమగ్ర శిక్ష కింద పనిచేసే అన్ని విభాగాల ఉద్యోగులు హాజరుకావాలని ఆయన కోరారు.

పార్టీ కార్యకర్తలకు అండగా ప్రభుత్వం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం రాయచోటిలో మంత్రి క్యాంపు కార్యాలయంలో సంబేపల్లికి చెందిన పార్టీ కార్యకర్త నాగరాజు జల్లా అకాల మరణంతో వారి కుటుంబ సభ్యులకు పార్టీ తరపున ప్రమాద బీమా మొత్తంను అందజేశారు. నాగరాజ జల్లా పార్టీకి ఎనలేని సేవ చేసి అకాల మరణం పొందడం పార్టీకి తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబానికి పార్టీ తరపున ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయంను అందజేశారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పట్ల, ప్రభుత్వ విద్యారంగం పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సరికాదని ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, రాష్ట్ర సిపిఎస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం తెలిపారు. గురువారం సాయంత్రం పోరుమామిళ్లలోని ఎస్టియు భవన్‌లో రీజనల్ కన్వీనర్ క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రమణారెడ్డి, సుబ్రమణ్యం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీలు, నూతన ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా హామీల అమలును విస్మరించి, నిమ్మకు నీరెత్తినట్లు ఉదాసీన వైఖరి ప్రదర్శించడం అన్యాయం అన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నింటిని చెల్లించేలా ఏర్పాట్లు చేయాలని, పదవి విరమణ చెందిన ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలన్నీ వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఉద్యోగ ఉపాధ్యాయులు రోడ్డు మీదకు రాక తప్పదన్నారు. నాయకులు చంద్రహాస్ రెడ్డి బాలరాజు, వాకా చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, వెంకటరామయ్య, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, రవీంద్రబాబు, వెంకటరెడ్డి, జయరామిరెడ్డి. శ్రీనివాసులు, బాష, బాలచెన్నయ్య, రఘురామిరెడ్డి, ఆనంద్, ఓబులేసు, సలాం పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-సిద్దవటం: పోషకాలు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీ విద్య తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లె గ్రామ సచివాలయంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. కొత్త మాధవరం పీహెచ్సీ డాక్టర్ శివకుమార్, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం చొరవ

విశాలాంధ్ర-కలికిరి: మహిళల ఆరోగ్యం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు వైద్యాధికారి ప్రసన్నలక్ష్మి, మేడికుర్తి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రెడ్డివారి పల్లె సచివాలయం పరిధిలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిహెచ్‌వో శాంతి, అంగనవాడి పర్యవేక్షకులు అరుంధతి, ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్, గిరిజమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వ కృషి

విశాలాంధ్ర-ఖాజీపేట: ప్రజారోగ్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్ రాష్ట్ర పర్యవేక్షకులు డాక్టర్ పెంచలయ్య పేర్కొన్నారు. గురువారం ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాంను వైద్యాధికారి ఎస్.కె.ముబీన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ సుప్రీతారాజ్, జిల్లా గణాంక అధికారి రమేష్‌రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం, అరుణకుమారి, సూపర్ వైజర్స్ శోభన్ బాబు, కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యువ నాయకుని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చెన్నూరు: టిడిపి యువ నాయకులు గొర్ల పుల్లయ్యగారి శివారెడ్డి జన్మదిన వేడుకలను మండలానికి చెందిన యువకులు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా కడపలోని అనాథలకు అన్నదానం చేశారు. రోడ్లపై ఉండే యాచకులకు బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు. అలాగే బుధవారం రాత్రి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోలోని మహాత్మజ్యోతి భాపులే గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైయ్యారు. కడప స్పోర్ట్స్ స్కూల్, పులివెందులలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 19, అండర్ 17, అండర్ 14 రగ్బీ పోటీలలో ప్రతిభ కనబరిచారు. గురు స్నేహలత, లక్ష్మి, స్పందన, నవ్యశ్రీ, మహిమలు ఎంపికైనట్లు ఆ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినులు క్రీడల్లో ఇలా రాణించటానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు కె.జి సునీతను, విద్యార్థినులను అభినందించారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం
- జేపిసి నాయకులు హెచ్చరిక

విశాలాంధ్ర-కడప రూరల్: విద్యుత్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం నిర్లక్ష్య దోరణిని కొనసాగిస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామంటూ విద్యుత్ కార్మిక సంఘం జేఏసి వైస్ ఛైర్మన్ రామలింగారెడ్డి హెచ్చరించారు. గురువారం కడప జిల్లా డిస్కం సర్కిల్ ఆఫీస్ వద్ద విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నాలుగో రోజు భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో కార్మికులు, ఉద్యోగులు, ఇంజనీర్లు, స్టాఫ్ పెద్దఎత్తున పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండించారు. జేఏసీ వైస్ ఛైర్మన్ రామలింగారెడ్డి మాట్లాడుతూ "విద్యుత్ ఉద్యోగుల కార్మికుల న్యాయమైన సమస్యల పట్ల యాజమాన్యం తక్షణమే సానుకూలంగా స్పందించాలి. ప్రభుత్వమే సమస్యలను సీరియస్‌గా తీసుకుని పరిష్కారానికి ముందుకు రావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యోగులు సమ్మెకు వెళ్ళడం తప్పదని, దానికి పూర్తి బాధ్యత యాజమాన్యం, ప్రభుత్వం వహించాల్సి వస్తుంది" అని హెచ్చరించారు. ధర్నాలో జేఏసీ వైస్ ప్రెసిడెంట్ బ్రహ్మానంద రెడ్డి, జేఏసీ నాయకులు ఫయాజ్ బేగ్, మురళీమోహన్, యాకోబ్, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, సుధాకర్, సత్యనారాయణ శర్మ పాల్గొన్నారు.

ఆర్‌టిపిపిలో నాలుగవ రోజు ధర్నా

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్‌టిపిపి) ఉద్యోగులు, కార్మికులు తమ సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న ఉద్యమం గురువారం నాలుగవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా ఉదయం 8:30 నుండి 9:30 గంటల వరకు పవర్ హౌస్ ప్రధాన ద్వారం వద్ద ధర్నా నిర్వహించారు. 22వ తేదీలోపు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. స్పందించకపోతే భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని స్పష్టం చేశారు. ఉద్యమానికి ఇంజనీర్లు తమ సంఘీభావం తెలిపారు.

పశువుల్లో గర్భకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్ళై

విశాలాంధ్ర-గాలివీడు: పశువుల్లో గర్భకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ఎప్పటికప్పుడు పశు వైద్యులను సంప్రదించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ గుణశేఖర్ పిళ్ళై పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎగువగొట్టివీడు గ్రామం కుమ్మరపల్లెలో రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా పశు గణాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్సా శిబిరంలో ఆయన పాల్గొన్నారు. శిబిరంలో పశువులను పరీక్షించి 35ఎదకు రాని పశువులను, 25పశువులకు సాధారణ పరీక్షలు, 62పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. అంతేగాక గొంతు వాపు నివారణ టీకాలు వేయడం, దూడలకు నట్టల నివారణ మందులు తాపడం జరిగిందన్నారు. అనంతరం పాడి రైతులకు పలు సూచనలు,సలహాలు అందించారు. కార్యక్రమంలో రాయచోటి ఉప సంచాలకులు మాలకొండయ్య, సహాయ సంచాలకులు శివారెడ్డి, స్థానిక పశువైద్యులు నాగరాజు, సిబ్బంది శశికళ, లక్ష్మీనారాయణ, హేమసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

మాదిగ ఉప కులాలకు ఏడు శాతం రిజర్వేషన్లు కల్పించాలి

విశాలాంధ్ర-పులివెందుల: ఆంధ్రప్రదేశ్లోని ఏబిసి వర్గీకరణకు అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలని, అలాగే మాదిగ ఉప కులాలకు ఏడు శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని, ఎస్సీ ఉప కులాల కార్పొరేషన్ జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం పులివెందులలోని తహసిల్దార్‌కు కృష్ణమూర్తి మాదిగ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు అంజి,నాగరాజు, గంగులయ్య, కిషోర్, హరి, బోనాల గోపాల్, ప్రశాంత్ , తదితర నాయకులు పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: గర్భిణులు, బాలింతలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సున్నపురాళ్లపల్లె సర్పంచ్ తొడిమె వరలక్ష్మి సూచించారు. ముద్దనూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఎర్రగుంట్ల మండలం చిలమకూరు సెక్టార్ పరిధి సున్నపురాళ్లపల్లెలో గురువారం 8వ పోషణ మాసంలో భాగంగా గర్భిణుల సమోదు, అన్నప్రాసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ వరలక్ష్మి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యాలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నాయని గుర్తుచేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుభద్ర, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఓబులమ్మతో పాటు అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నగరంలో ఎక్కడ చెత్త కుప్పలు కనిపించకూడదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగర పరిధిలోని 50డివిజన్‌లలో ఎక్కడ చెత్తనిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ ప్రజా వైద్యాధికారి డాక్టర్ సౌదాగిరి రమేష్‌శానిటరీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం నగర పరిశీలనలో భాగంగా అమ్మవారి శాల, పెద్ద దర్గా, నకాష్ ,అగాడి, ప్రాంతాలలో తిరిగి పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ చెత్త నిల్వ ఉన్న పాయింట్స్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించి చెత్త నిలువ లేకుండా చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కాలువలలో నీరు నిల్వ ఉండకుండా పారే విధంగా చూడాలని అధికారుల ఆదేశించారు. ప్రజల నుండి చెత్త నిల్వ ఉన్నట్లు ఫిర్యాదులు చేయకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని అన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ నాగసుబ్బయ్య, పూజిత్ రెడ్డి, సునీల్ కుమార్, శ్రీనివాసులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉద్యోగులను వంచన చేయకండి

- ప్రభుత్వానికి ఎస్టీయు విజ్ఞప్తి

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులను ఆర్థికపరమైన అంశాల హామీ అమలు విషయంలో వంచనకు గురి చేయవద్దని ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణం అమలు చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. వేంపల్లి పట్టణంలోని ఎస్‌టియు రీజియన్ కార్యాలయం కేంద్రంగా వేంపల్లి, చక్రాయపేట మండలాల నాయకుల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వలె నేటి ప్రభుత్వం కూడా ఉద్యోగ ఉపాధ్యాయులను మోసపుచ్చుతోందని సంవత్సరం క్రితం ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడి 15 నెలల అవుతున్నప్పటికీ అమలు చేయలేదని 12వ పిఆర్సి అమలు ఇప్పటికే రెండు సంవత్సరాలు ఆలస్యం జరిగిందని కానీ మధ్యంతర భృతి ప్రకటననే చేయలేదని ఇప్పటికి నాలుగు డిఏలు ఉద్యోగులకు ఈ ప్రభుత్వం బకాయి ఉందని 20 వేల కోట్లకు పైగా బకాయిలు ఇంకను చెల్లించవలసి ఉందని కానీ ఎటువంటి ఆశాజనకమైన పరిస్థితులు పాలక పక్షం వైపు నుంచి కనిపించడం లేదని కాబట్టి అక్టోబర్ నెలలో ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాల సాధనకై ఉద్యమ కార్యాచరణకు దిగుతామని అందరూ సిద్ధంగా ఉండాలని సంగమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. మరోవైపు అసంబద్ధ తిరోగమన విధానాలతో విద్యారంగానికి నష్టం వాటిల్లుతుందని మూల్యాంకన విధానాన్ని సవరించాలని ప్రశ్నాపత్రాల రూపకల్పనలో ప్రామాణికత పాటించలేదని ఆయన అభిప్రాయపడ్డారు డీఎస్సీ 2025 ద్వారా అన్ని ఖాళీలు భర్తీ చేసి బదిలీ పొందిన ప్రతి ఉపాధ్యాయుడికి రిలీవర్లను కేటాయించాలని కోరారు. సమావేశంలో నాయకులు శివారెడ్డి ప్రతాపరెడ్డి లక్ష్మీనరసింహ, ద్రాక్షం గోవిందు, కులాయి బాబు భాస్కర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ధర్మా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ మహబూబ్ బాషా, పవన్ కుమార్ రెడ్డి అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: పురపాలిక పారిశుధ్య కార్మికులకు గురువారం స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్‌లో స్వచ్ఛతా హి సేవ-2025 కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి మండల ప్రేక్షకులు తప్పెట్ల మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ మూలె హర్షవర్ధన్ రెడ్డి, పుర కమిషనర్ శేషఫణి ఆరోగ్య స్థితిగతులపై కార్మికులను అడిగి తెలుసుకున్నారు. కార్మికులు తమ ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరు. శానిటరీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు. ప్రత్యేక వైద్యులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు.

కూలిన విద్యుత్ స్తంభం.. తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-ముద్దనూరు: స్థానిక ఎల్ ఎమ్ కాంపౌండ్ లోని ప్రాథమిక పాఠశాల వద్ద గురువారం తెల్లవారుజామున కురుసిన వర్షం ధాటికి ఉన్న విద్యుత్ స్తంభం కూలి రోడ్డుపై అడ్డుగా పడింది.తీగలు తెగి పాఠశాల లోపలికి వెళ్లే ప్రధాన గేటు,ప్రహరీ గోడ,రోడ్డుపై పడ్డాయి.వర్షం పైగా తెల్లవారు జామున కావడంతో కాలనీ వాసులు, విద్యార్థులు తిరగని వేళ కాబట్టి పెద్ద పెను ప్రమాదం తప్పింది. ప్రజలు, కాలనీ వాసులు,విద్యార్థులు సంచరించే సమయంలో విద్యుత్ స్తంభం కూలింటే ప్రాణ నష్టం జరిగేది.సమీపంలో ప్రాథమిక పాఠశాల,రెండు అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి.విద్యుత్ స్తంభం పాఠశాల సమయంలో కూలి పోయింటే ఊహించని పరిణామం జరిగి ఉండేది. విషయం తెలుసుకున్న ఏఈ శ్రీనివాసరెడ్డి సిబ్బందితో విద్యుత్తు స్తంభం మార్చమని తెలిపారు.

పొదుపు నిధులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-వీరబల్లి: పొదుపు డబ్బులు సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపిఎం ఖాదరవల్లి అన్నారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన వీరబల్లి గ్రామ సమాఖ్య 2 కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు పొదుపునిధులను సద్వినియోగం చేసుకోవడం వల్ల సంఘ నిధి పెరుగుతుందన్నారు. ప్రతినెల సమావేశాలు ఏర్పాటు చేసుకొని పొదుపులు, అప్పులు, పుస్తక నిర్వహణ జరూపుకోవాలన్నారు. పొదుపు బ్యాంకు ఖాతాలో ఉండడం వల్ల ప్రయోజనం ఉండదని, సభ్యుల అవసరాలకు రుణంగా ఇవ్వడం వల్ల సభ్యుల అవసరాలు తీరడంతో పాటు వడ్డీ వస్తుందన్నారు. సంఘం కార్యక్రమాలలో సభ్యులందరూ పాల్గొనాలన్నారు. సిసి నాగేంద్ర వివో ఏ కవిత సమాఖ్య అధ్యక్షురాలు సుధారాణి కార్యదర్శి నాసిరీన్ కోశాధికారి ఇంద్రావతి సభ్యులు పాల్గొన్నారు.

బియస్‌సి నర్సింగ్ ఉద్యోగులకు ట్యూటర్ పదోన్నతి కల్పించండి

విశాలాంధ్ర-కడప: కడప రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రామగిడ్డయ్య ను జిల్లా ఏపీయన్‌జివో అధ్యక్షులు బి.శ్రీనివాసులు, కార్యదర్శి నిత్యపూజయ్య కలిసి బిఎస్సి నర్సింగ్ ఉద్యోగులకు సీనియారిటీ పై ట్యూటర్స్ గా ప్రమోషన్ కల్పించాలని కోరగా రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రామగిడ్డయ్య రెండు, మూడు రోజుల్లో సీనియర్టీ లిస్ట్ రడీ చేసి నాయం చేస్తానన్నారు. జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు మాట్లాడుతూ మీ పరిధి లోని సూపెర్వైసర్, పి ఎచ్ యన్, యం. పి ఎచ్ ఈవో, హెచ్ఈమరియు అన్ని క్యాడర్స్ ప్రమోషన్స్ చాలా రోజులనుండి పెండింగ్ ఉన్నాయని వారికి వెంటనే పదోన్నతి ఇవ్వాలని కోరగా త్వరలో వారికి పాదోన్నతి కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పద్మనాబరావు, జిల్లా విమెన్ వింగ్ కోశాధికారి పద్మావతి, ఫ్లోరెన్స్ పాల్గొన్నారు.

టేకూరుపేటలో 'స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్'

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టేకూరుపేట నందు స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం గురువారం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్స్ అయిన డాక్టర్ అఖిల (స్త్రీల నిపుణులు) డాక్టర్ శశివర్ధన్ రెడ్డి (చిన్నపిల్లల నిపుణులు) డాక్టర్ సునిల్ కుమారరెడ్డి (దంత వైద్యులు) డాక్టర్ మేరీ ఎల్సా, డాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ జయరాం కృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించబడ్డాయి. ఈ సందర్భంగా డిప్యూటీ ఆరోగ్య విద్యాధికారి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతల పర్యవేక్షణ, వ్యాధి నిరోధక టీకాల ప్రాధాన్యత, కౌమార బాలికల రక్తహీనత పరీక్షలు, పోషణ్ అభియాన్‌లో భాగంగా పోషకాహార ప్రాముఖ్యత వంటి అంశాలపై మహిళలకు ప్రత్యేక అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజరీ ఆఫీసర్ నిర్మలమ్మ రఘురామ్, ఆరోగ్య మిత్ర శ్రీనివాస్, ల్యాబ్ వెంకటేష్, రాంప్రసాద్, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కెజిబివిల నుండి డిఎస్సీలో మెరిట్ సాధించిన ఉపాధ్యాయనులకు సన్మానం

విశాలాంధ్ర-కడప: కడప జిల్లాలోని వివిధ కేజీబీవీ లలో పనిచేస్తూ డీఎస్సీ ఎగ్జామ్ రాసి మెరిట్ సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఉపాధ్యాయులను కడప కో-ఆపరేటివ్ కాలనీలో ఉన్న సమగ్ర శిక్ష ఆఫీసు నందు ఏపీసి నిత్యానంద రాజులు మరియు జి సి డి ఓ దార్ల రూత్ ఆరోగ్య మేరి ఘనంగా సన్మానించారు. ఒకవైపు కేజీబీవీలో టీచర్ గా కొనసాగుతూ మరో వైపు కుటుంబాన్ని చూసుకుంటూ డీఎస్సీలో మెరిట్ సాధించడం అంటే ఆశామాసి విషయం కాదు, మీరు నిబద్ధత తో పిల్లలకు న్యాయం చేసినందు వల్లనే డీఎస్సీ లో మెరిట్ సాధించగలిగారని ఇదే నిబద్ధతతో ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు చదువులు నేర్పించి వారు ఉన్నతంగా ఎదిగేందుకు మీ వంతు కృషి చేయాలని నిత్యానంద రాజులు గారు తెలియజేశారు. ఒకప్పుడు నేను కూడా టీచర్ గా సెలెక్ట్ అయ్యానని ఆ తర్వాత గ్రూప్స్ లో కూడా సెలెక్ట్ కావడం తో నారూటుమారిందని తెలియచేశారు. చాపాడు నుండి ప్రసన్నలక్ష్మి, కోడూరు నుండి మమోల, పెద్దముడియం నుండి మేరమ్మ, ఓబులమ్మ, గంగా శిరీష, మైదుకూరు నుండి హరిత, జమ్మలమడుగు నుండి కళావతి, గీత, వేముల నుండి నాగమల్లేశ్వరమ్మ, వల్లూరు నుండి పున్నమ్మ డీఎస్సీ లో మెరిట్ సాధించారు. సన్మాన కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు ఏఎమ్ఓ వీరేంద్ర, ఏ ఎస్ ఓ సంజీవరెడ్డి సమగ్ర శిక్ష ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

టీడీపీ ఇన్‌ఛార్జి జగన్‌మోహన్ రాజు

విశాలాంధ్ర-సిద్దవటం: సిద్ధవటంలో ప్రతి గ్రామంలో టిడిపి బలోపేతానికి కృషి చెయ్యాలని కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం దక్కుతుందని రాజంపేట టీడీపీ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్ రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అతి త్వరలో అన్ని సమస్యకు పరిష్కారం అవుతాయన్నారు. ప్రతి పంచాయితీ నీ ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. కష్టపడే వారికి అండగా ఉంటానన్నారు. సమైక్యంగా ఉంటే టీడీపీకి తిరుగులేదన్నారు. ప్రతి ఒక్కరి బయోడేటా అధిష్టానం వద్ద ఉంది. ఒక నెలలో ప్రతి కార్యకర్త సమస్యలు పరిష్కారం చూపుతామన్నారు. అధికారులు ప్రజలు నాయకులు తో కలిసి పని చెయ్యాలి. ప్రతి నాయకు కి పనితీరు ఆధారంగా ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. అధికారంలో ఉన్నాం, అందరిని కలుపుకు వెళ్ళాలని, రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాయకులు పని చెయ్యాలని సూచించారు. పార్టీ బలోపేతానికి కృషి చెయ్యండి, నేను అండగా ఉంటానని హామీతో కూడిన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జులు యూనిట్ ఇన్చార్జులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వంకల ఆక్రమణలు తొలగించి ప్రాణాలు కాపాడండి

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలోని పత్తివాండ్లపల్లె ఎగువ భాగంలో బైరాన్ చెరువు గతంలో 2020లో నివర్ తుఫాన్ కారణంగా మరో తెగిపోవడంతో వంకలు ఆక్రమణలకు గురి కావడంతో చెరువులోని వరద నీరు పత్తివాండ్లపల్లి గ్రామం మనకు కు గురైందని వంకలలో ఆక్రమణలు తొలగించి గ్రామ ప్రజల ప్రాణాలు కాపాడాలని గురువారం జిల్లా కలెక్టర్‌కు పత్తి వాండ్లపల్లికి చెందిన ఎర్రపురెడ్డి హరినాథ రెడ్డి వినతిపత్రం అందజేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు పరిశీలనకే పరిమితమై పనులకు నోచుకోలేదని అయితే గత రెండు మూడు రోజులు కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులను నీరు దిగువకు రావడంతో అర్ధరాత్రి ఇళ్లలోకి నీరు చేరడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారని రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా ఆక్రమణలను తొలగించాలన్నారు. ఈ సమస్యను పరిష్కరించుకుంటే కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటామని హెచ్చరించారు. దీంతో కలెక్టర్ వెంటనే స్పందించి తహసిల్దార్ కు చరవాణి ద్వారా సంప్రదించి విషయమడుగు కనుక్కొని ఈ సమస్యలతో త్వరగా పరిష్కరించమని తెలిపారన్నారు.

వాహన మిత్ర దరఖాస్తుకు నేడు చివరి తేదీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ఆటో రిక్షా /మోటర్ క్యాబ్ /మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ మరియు యజమానులకు 2025- 26 వ సంవత్సరానికి గాను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 15,000 ఆర్థిక సహాయం అందించే పథకానికి సంబంధించిన దరఖాస్తులు గ్రామ లేదా వార్డు సచివాలయంలో అందించడానికి నేడు శుక్రవారం (19.9.2025) చివరి తేదీ అని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకానికి అర్హతలు క్రింది విధంగా ఉన్నాయి. ఆటో రిక్షా లేదా మోటార్ క్యాబ్ లేదా మ్యాక్సీ క్యాబ్ వాహన యజమాని మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వ్యక్తి ఒకే కుటుంబానికి చెందిన వారే ఉండాలి. దరఖాస్తుదారు లేదా వారి కుటుంబ సభ్యునికి లైట్ మోటార్ వెహికల్ యొక్క డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. వాహనము ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే రిజిస్ట్రేషన్ అయ్యి ఉండాలి. మోటార్ క్యాబ్/ మ్యాక్స్ క్యాబ్ విషయంలో వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఫిట్నెస్ సర్టిఫికెట్, మోటార్ వాహన టాక్స్ కలిగి ఉండాలి. ఆటో రిక్షా విషయంలో నెల రోజుల లోపు ఫిట్నెస్ చేసుకోవాలి. ప్యాసింజర్ ఆటో రిక్షా లు మాత్రమే ఈ పథకానికి అర్హులు. గూడ్స్ ఆటో యజమానులు అర్హులు కాదు. వాహనము దరఖాస్తు దారుని ఆధీనంలో మాత్రమే ఉండాలి. ప్రతి దరఖాస్తుదారుడు ఆధార్ కార్డు కలిగి ఉండాలి. ప్రతి దరఖాస్తుదారు బిపిఎల్ లేదా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలి. ఒక కుటుంబానికి ఒక దరఖాస్తు చేసుకునే అవకాశం మాత్రమే ఉంటుంది..రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఇతర ఆక్యుపేషనల్ గ్రూప్స్ లో లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అనర్హులు. దరఖాస్తుడు లేదా అతని కుటుంబ సభ్యులు ఎవరూ ప్రభుత్వ ఉద్యోగులు కారాదు. శానిటరీ పని చేయు వారి కుటుంబ సభ్యులకు మినహాయింపు ఇవ్వడమైనది. దరఖాసుదారుడు ఇన్కమ్ టాక్స్ ఎస్ఎస్సి అయి ఉండరాదు. నెలకి 300 యూనిట్లు లేదా అంత కంటే ఎక్కువ కరెంటు వినియోగించే వారు ఈ పథకానికి అనర్హులు. గ్రామీణ ప్రాంతాలలో మూడు ఎకరాలు వెట్/పది ఎకరాలు డ్రై ల్యాండ్ మరియు మున్సిపల్ ఏరియాలలో 1000 స్క్వేర్ మీటర్లు స్థలం ఉండే అభ్యర్థులు ఈ పథకానికి అనర్హులు. పై అర్హతలు కలిగిన ఆటో రిక్షా /మోటార్ క్యాబ్/ మ్యాక్స్ క్యాబ్ డ్రైవర్ మరియు యజమానులు 17.09.25 నుండి 19.09.25 లోపు సంబంధిత గ్రామ సచివాలయం లేదా వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వైఎస్ఆర్సిపి నుండి టిడిపిలోకి వలసలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణానికి చెందిన టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సమక్షంలో నగరిగుట్టలోని వైఎస్ఆర్ సీపీకి చెందిన సాయికుమార్, శివ కుమార్ సంతోష్‌లు పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ నాయకులు రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాష (కిరికిరి బాష), నల్లాగారి భాస్కర్ రెడ్డి, మద్దరు వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో శివకుమార్, సాయి కుమార్, సంతోష్‌తో సహా పలు కుటుంబాలు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో గురువారం చేరడం జరిగింది. ఇన్చార్జి బీటెక్ రవివారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీటెక్ రవి మాట్లాడుతూ జగన్ పాలనలో పులివెందుల వెనకబడిన ప్రాంతంగా అయ్యిందని, ప్రజలకు అభివృద్ధిలో గాని, ఉపాధిలోకాని, అభివృద్ధి చెందలేదన్నారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం అభివృద్ధి కలసి ముందుకు వెళ్తున్నాయి. ప్రతి ఇంటికి వెలుగులు నింపే దిశలో, ప్రతి యువకుడికి భవిష్యత్తు కల్పించేదిగా కూటమి ప్రభుత్వము అన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ జగన్ ఇచ్చిన వాగ్దానాలు అన్నీ మోసమేఅని, అభివృద్ధి అనే మాటే లేకుండా పులివెందుల ప్రజలను మభ్యపెట్టారన్నారు. అందుకనే మేము తెలుగుదేశం పార్టీలో చేరామని బీటెక్ రవి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పథకాలతో పులివెందులని ముందుకు తీసుకెళ్తుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ విరమించుకోకపోతే ఉద్యమం తీవ్రతరం

విశాలాంధ్ర-కడప రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా 10 మెడికల్ కాలేజీల ప్రైవేటీక రణలో భాగంగా పులివెందుల మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ నోటిఫికేషన్ను రద్దు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య కడప జిల్లా అధ్యక్షులు పెదుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం కడప జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన విద్యార్థి యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ ను పెంచి పోషిస్తున్నాయని, అందులో భాగంగా కూటమి ప్రభుత్వం 10 మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేస్తూ నోటిఫికేషన్ తీసుకొచ్చిందని ఆ నోటిఫికేషన్ను వెంటనే రద్దు చేసి ప్రభుత్వ ఆధీనంలోనే మెడికల్ కాలేజీలను నడపాలని ఆయన కోరారు. నిరుద్యోగుల పక్షాన ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయడం లేదని నిరుద్యోగాన్ని నిర్మూలించకపోతే నేపాల్, శ్రీలంక లాంటి పరిస్థితి మన రాష్ట్రంలో కూడా వస్తుందని తక్షణమే కడపలో ఉక్కు పరిశ్రమ పనులలో ప్రారంభించి పులివెందుల మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గురు ప్రసాద్, జిల్లా అధ్యక్షులు దేవిరెడ్డి ఆదిత్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్ర, ఏఐఎస్ఎఫ్ నగర్ కార్యదర్శి శివతేజ, లీలాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మలబార్ గోల్డ్ డైమండ్స్‌లో

ఆర్టిస్ట్రీ - బ్రాండెడ్ జ్యువలరీ షో

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కడప షోరూంలో గురువారం ఆర్టిస్ట్రీ షో బ్రాండెడ్ జ్యువెలరీ విశిష్ట ఆభరణాల ప్రదర్శన, అమ్మకాలు ప్రారంభించారు. కస్టమర్ల కుమార్తెలు, స్టోర్ హెడ్‌లు లేసన్ సత్యన్, జెబిన్, మార్కెటింగ్ డిప్యూటీ మేనేజర్ ఇషాక్ బాషా, స్టోర్ మేనేజర్ నరేంద్ర కుమార్ అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ సాయి గోపాల్‌ల సమక్షంలో పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మేనేజ్మెంట్ మాట్లాడుతూ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు, జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తారని తెలిపారు. నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తున్నదని చెప్పారు. ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ డైమండ్స్ కడప షోరూంలో ఈనెల 19 నుండి 22 వ తేదీ వరకు నిర్వహించబడుతుందన్నారు. నిబద్ధతలో భాగంగా వినియోగ దారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుందన్నారు. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

వీధికుక్కల బీభత్సం

- అధికారులు నిర్లక్ష్యంతో దాడులకు తెగబడుతున్న బౌబౌలు
- ప్రమాదంలో ప్రజల ప్రాణాలు
- రేబిస్ వ్యాధిపై భయాందోళన

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలంలో వీధికుక్కల బీభత్సం అదుపు తప్పింది. మండలం లోని వీధులన్నీ వందల సంఖ్యలో తిరుగుతున్న కుక్కలతో నిండిపోయాయి. గత రెండు నెలలలోనే దాదాపు పదుల సంఖ్యలో ప్రజలు కుక్కల కాటుకు గురయ్యారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు ఎవరూ తప్పించుకోలేని పరిస్థితి నెలకొంది. ఈ కుక్కకాటు వల్ల ఎక్కడ రేబిస్ వ్యాధి వస్తుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఆగస్టు 6న పార్నపల్లి గ్రామంలో ప్రణయ్, అఖిల్ రెడ్డి అనే ఇద్దరు చిన్నారులపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఆ ఘటనతోనే గ్రామాల్లో భయం పాకినా అధికారులు ఒక్క చర్య తీసుకోలేదు. దానికి మించి ఇటీవల లింగాల గ్రామంలో మరో యువకుడిపై దాడి జరిగింది. ఆగస్టు నుంచి ఇప్పటివరకు లింగాల, పార్నపల్లి, బోనాల, చిన్నకుడాల గ్రామాలతో పాటు మరిన్ని ప్రాంతాల్లో పదుల సంఖ్యలో కుక్కల దాడుల ఘటనలు చోటుచేసుకున్నాయి.

పశువైద్యాధికారుల నిర్లక్ష్యం

ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నా పశు వైద్య అధికారులు, పంచాయతీ సిబ్బంది మాత్రం బాధ్యతలను గాలికి వదిలేసుకుంటున్నారు. వీధికుక్కల నియంత్రణపై ఇప్పటికే కఠినమైన ఆదేశాలు ఉన్నప్పటికీ లింగాల మండలంలో వాటిని అమలు చేసే ఉద్దేశమే కనిపించడం లేదు. పంచాయతీ అధికారులు మాకు కుక్కలను పట్టడం రాదు అని తప్పించుకుంటే, పశు వైద్యాధికారులు పంచాయతీ సిబ్బంది కుక్కలను పట్టి తీసుకొస్తేనే మేము ఆపరేషన్లు చేస్తాం" అని తేల్చి చెబుతున్నారు. ఇంతలోనే ప్రజలు వరుసగా దాడులకు గురవుతున్నా మండల సర్వసభ్య సమావేశాలకు కూడా పశువైద్యాధికారులు హాజరు కాకపోవడం ప్రజాప్రతినిధుల్లో తీవ్ర ఆగ్రహం రేపుతోంది. సమావేశాలకు కిందిస్థాయి ఉద్యోగులను పంపి పశు వైద్యులు చేతులు దులుపుకుంటున్నారు వారిని అడిగేవారు కరువైన పరిస్థితి.

ప్రజల ఆగ్రహం

మా ప్రాణాలు, పిల్లల భద్రతను ఇంత నిర్లక్ష్యంగా చూడడం అర్థం కావడం లేదు. అధికారులు పనికిమాలిన మాటలు చెబుతూ తప్పించుకుంటే, మరి ప్రజల ప్రాణాలకు ఎవరు బాధ్యులు? అని గమండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజలు ఇక మౌనం వహించబోమని హెచ్చరిస్తూ, తక్షణ చర్యలు తీసుకోకపోతే వచ్చే ప్రాణనష్టానికి సంబంధిత శాఖ అధికారులు పూర్తిగా బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నారు. పశువైద్య అధికారులు ఇప్పటికయినా నిర్లక్ష్యాన్ని వదలి వీధి కుక్కలకి కుని ఆపరేషన్లు చేయించాల్సిన బాధ్యత వారిపైన ఎంతయినా ఉంది. "మహాప్రభో, వీధికుక్కల బీభత్సం నుండి మమ్మల్ని కాపాడండి"అని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సంక్షిప్త వార్తలు

చెరువు కట్టల మరమ్మతులు చేయాలి

విశాలాంధ్ర-ములకలచెరువు: ములకల చెరువు మండలం సోంపల్లి గ్రామం నందు అడివి నాయన చెరువు పల్లి దగ్గర నాయన చెరువు మేకల పావన్న కుంట గండి బడి సుమారు ఐదు సంవత్సరములు కాబడినది మొక్కల చెరువు మండలం భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి అంజప్పప్ప మాట్లాడుతూ6 సంవత్సరములు కావస్తున్న ది గత ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో అర్జీలు ఇచ్చిన మరమ్మతులకు నోచుకోలేదు పడిన కొంత వర్షానికి వచ్చిన వరుసపనీరు వృధాగా వెళ్లిపోయినవి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు గత కొంత కాలం మునుపు నీటి సంఘం నాయకులను ఎంపిక చేసి చెరువులు మరమ్మతులకు ఐదు లక్షలు 10 లక్షలు కేటాయించిన నిధులు ఏం చేశారని భారత కమ్యూనిస్టు పార్టీ తమ్మాలపల్లి నియోజకవర్గం లో ఆరు మండలాల్లోని నీటి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు లేక సమస్యలు ఎవరికి చెప్పాలి రైతాంగం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సాగునీరు తాగు నీరు మూగజీవాలకు దాహతి తీర్చే విధంగా ప్రభుత్వం జిల్లా కలెక్టర్ గారి చర్యలు తీసుకుని ప్రజల సమస్యల పరిష్కరించాలని వచ్చిన నీటిని వృధా కాకుండా నిలువు చేసి భూగర్భ జలాలు అభివృద్ధి చెందే చెరువుల కట్టలు కట్టలు మరమ్మత్తులు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాలు సిద్ధం చేసి ధర్నాలు వస్తా రోకలు చేపడతామని డిమాండ్ చేస్తున్న

స్వయం ఉపాధికి తోడ్పడుతున్న లోక్ కళ్యాణ్ మేళా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో పీఎం స్వనిధి పథకం కింద లోక్ కళ్యాణ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ హై స్కూల్ ప్రాంగణంలోని మహిళా స్వశక్తి భవనంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా టీఈ మహాలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం కింద పట్టణంలోని వీధి చిరు వ్యాపారులు లబ్ధి పొందే విధంగా వారికి రుణాలు ఎలా మంజూరు అవుతాయి, దరఖాస్తులు ఎలా చేసుకోవాలి వంటి అంశాలను వివరించారు. స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహిస్తూ, చిరు వ్యాపారులు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ పేమెంట్స్ ప్రతినిధి దినేష్, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మధు, బ్యాంకు ప్రతినిధులు, మెప్మా ఆర్పీలు, స్థానిక వీధి వ్యాపారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాల

- సబ్ కలెక్టర్, ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఫిర్యాదు

విశాలాంధ్ర-మదనపల్లి: పోతు బోలు గ్రామం కొంకిపల్లి లో ప్రభుత్వ పాఠశాల కూలటకు సిద్ధంగా ఉందని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు మదనపల్లి సబ్ కలెక్టర్ ఎమ్మెల్యే షాజహాన్ భాషకి రాతపూర్వకంగా ఫిర్యాదు అందించారు. పాఠశాలలో 25 మంది విద్యార్థులతో పాటు ఇద్దరు మహిళా టీచర్లు పనిచేస్తున్నారని. అయితే పాఠశాల ఏ సమయంలో కుప్పకూ తుందో తెలియని స్థితిలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఆందోళనకు గురవు తున్నారు. అంతేకాకుండా చుట్టుపక్కల ప్ర హరీ గోడ లేకపోవడంతో అపరిశుభ్రతకు గురవుతుందన్నారు మరో ప్రక్కల దిబ్బలతో విద్యార్థులకు అనారోగ్యానికి గురవుతున్నారు అన్నారు. గ్రామ నీటి ట్యాంకు పాఠశాల భవనంపై నిర్మించడంతో నీరు పొంగడం తో ఈ దుస్థితికి కారణమైందన్నారు . ఏ సమయంలోనైనా విద్యుత్ పాఠశాల భవనానికి ప్రాకే ప్రమాదం ఉందన్నారు. మరుగుదొడ్లు కూలిపోయే స్థితి ఉండడంతో విద్యార్థులు మలమూత్ర విసర్జనకు ఆరుబయట వెళ్ళవలసి ఉన్నందున విషపురుగుల సమస్య ఎక్కువగా ఉందని ఈ గ్రామానికి రోడ్డు కూడా కంకర వేసి సుమారుగా సంవత్సరం కాలం పైనే అవుతున్న ఇంకా రోడ్డు మరమ్మతులు కాలేదు పై విషయము లు ప్రజాప్రతినిధులు అధికారులు చాలాసార్లు సమస్యలు పరిక్ష పరిష్కరిస్తామని ఎలాంటి పురోభివృద్ధి కనబడలేదు ఆవేదన వ్యక్త పరిచారు. ఇప్పటికైనా అధికారులు పాఠశాలను పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి నూతన భవనాన్ని నిర్మించాలని కోరారు.

జూదరుల అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లి తాలూకా లిమిట్స్ నిమ్మన పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయకొండ అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసినట్లు మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర తెలిపారు. నేడు తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లి ఆదేశాల మేరకు అసాంఘిక కార్యక్రమాలకు చెక్ పెట్టేందుకు డ్రోన్ సహాయముతో (టెక్నాలజీ) సహాయంతో పేకాట, మద్యం సేవించే వారిపై నిఘా పెట్టడం జరుగుతుందని ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు చేపడతామన్నారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుండి 16 బైకులు, 5 సెల్ ఫోన్స్, 55 వేల రూపాయల నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుబడిన వారు శ్రీనివాసులు, హక్కులప్ప, రెడ్డప్ప నాయక్, వెంకటరమణ, హరి, శ్రీరాములు, మిగిలిన తప్పించుకున్న వారిపై కూడా కేసు ఉంటుందన్నారు.

హెచ్ఐవి నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: హెచ్ఐవి/ఎయిడ్స్ నిర్మూలన, నియంత్రణ మండలి, కడప జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ మండలి ఆదేశాల మేరకు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "ఐఈసీ హెచ్ఐవి/ఎయిడ్స్ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం" ప్రొద్దుటూరు పట్టణం నందు గల శ్రీ వాసవి పారా మెడికల్ కళాశాల నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ విశ్వనాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ రామ్ మోహన్ రెడ్డి, లెక్చరర్ లు శ్రీనివాస రావు, మేరీ మరియు విద్యార్థులు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవెలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవెలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది భాగ్యలక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

2వ రోజు ఆత్మ రక్షణ శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర డి.జి.పి సూచనలు, జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి పి.భావన ఆధ్వర్యంలో పట్టణంలోని వై.వి సుబ్బమ్మ పురపాలక బాలికోన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న తరగతులు రెండవ రోజు గురువారం ఉత్సాహంగా కొనసాగాయి. ప్రొద్దుటూరు శక్తి టీమ్ ఇంచార్జి ఎస్.ఐ కె.పి.బి వెంకట రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని నేర్చుకోవాల్సిన విద్య ఆత్మ రక్షణ విద్య అని తెలిపారు. ఇది ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, క్లిష్ట పరిస్థితుల్లో వారిని వారే రక్షించుకునే ధైర్యాన్ని ఇస్తుందన్నారు. శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థినుల భద్రత పట్ల అవగాహన కల్పించడం, దాడుల వంటి సందర్భాల్లో తక్షణ ప్రతిస్పందన ఎలా ఉండాలో ప్రాక్టికల్‌గా శిక్షణ అందించడమని ఎస్.ఐ తెలిపారు. 5 మంది కరాటే మాస్టర్ల సహకారంతో కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కరాటే మాస్టర్లకు పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ విజయ భాస్కర్, శక్తి టీమ్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర - పీలేరు : జిల్లాలో అభివృద్ధికి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం పీలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో అగ్రికల్చర్, హార్టికల్చర్, సిరికల్చర్, పశు సంవర్ధక,సివిల్ సప్లై, మైనర్ ఇరిగేషన్, రీ సర్వే, ఎడ్యుకేషన్, శ్రీ శక్తి పథకం, అన్నదాత సుఖీభవ, పి 4,హౌసింగ్, పంచాయతీరాజ్, స్వమిత్వ, ఐ విఆర్ఎస్, ఏపీ ఎస్పీడీసీఎల్ తదితర అంశాలపై నియోజకవర్గ,మండల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు, డిపిఓ రాధమ్మ,జి ఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, వాల్మీకిపురం, కలికిరి, కలకడ, గుర్రంకొండ, కె.వి పల్లి తాసిల్దార్లు, ఎంపీడీవోలు, అగ్రికల్చర్, హార్టికల్చర్, పశు సంవర్ధక శాఖ, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ అధికారులు, ఎంఈఓ లు, మండల సర్వేలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే గర్భిణీలకు బాలింతలకు ఆరోగ్యం

విశాలాంధ్ర-వాల్మీకిపురం :గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలంటే వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు మంచి పౌస్టికాహారంతీసుకోవాలనిచింతపర్తిప్రభుతా వ్సుపత్రి వైద్యురాలు సాయిశ్రీ అన్నారు. గురువారం మండలంలోని విఠలం పంచాయతీలో నిర్వహించిన ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి శ్వేత ప్రారంభించారు. అనంతరం మహిళలచే స్వస్థనారీప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అరుణ, మహమ్మద్రపీ, బహుద్దీన్, అంగన్వాడీ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారంపై గర్భవతులకు అవగాహన

విశాలాంధ్ర-బి.కొత్తకోట : మండలంలోని గట్టు అంగనవాడిలో పౌష్టిక ఆహారంపై పిల్లలకు బాలింతలకు గర్భవతులకు అవగాహన కల్పించారు. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే మంచి విలువలతో కూడిన పౌష్టిక ఆహారం తీసుకోవాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం స్వరూప రాణి అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు గర్భవతులు పాల్గొన్నారు.

స్వామి మిత్రను పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర- పెద్దతిప్పసముద్రం: కందుకూరులో జరుగుతున్న స్వామి మిత్ర కార్యక్రమాన్ని ఎంపీడీవో అబ్దుల్ కలాం ఆజాద్ గురువారం పరిశీలించారు. గ్రామాలలో గృహాలకు సరైన కొలతలు సంబంధించిన పత్రాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇలాంటి వారి కోసం ప్రభుత్వం స్వామిమిత్ర కార్యక్రమం ద్వారా గ్రామాలలో కార్యదర్శి ఇంజనీర్లు, గ్రామ సర్వేయర్లు, డిజిటల్ అసిస్టెంట్లు సిబ్బంది గ్రామాలలో బృందాలుగా వెళ్లి సర్వే చేసి వారికి రికార్డులను అందిస్తారు.

రాష్ట్రగవర్నర్‌ను కలసినఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర- పీలేరు : తిరుమలకు విచ్చేసినా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ని ఉమ్మడి చిత్తూరు జిల్లా చెందిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, వి.రాజ్ కుమార్, మునీంద్ర నాయక్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అనంతరం గవర్నర్ తో తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతమ్మ ,సత్యాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

విశాలాంధ్ర - మదనపల్లె : పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో 16 ద్విచక్ర వాహనాలు, 5 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని 6 మందిని అరెస్ట్ చేసి, రూ.55 నగదు సీజ్ చేశారు. అరెస్టుకు సంబంధించి గురువారం సాయంత్రం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మహేంద్ర మాట్లాడుతూ మదనపల్లె పట్టణం సమీపంలోని చౌడేపల్లె మండలం, బోయకొండ అటవీ ప్రాంతంలో జోరుగా పేకాట జరుగుతున్నట్లు పక్కా సమాచారం వచ్చిందన్నారు. ఈ మేరకు ఎస్సై అన్సర్, రహీం భాషలు సిబ్బంది తో సంఘటన స్థలానికి వెళ్లి పేకాట స్థావరంపై మెరుపు దాడి చేశారన్నారు. ఈ దాడిలో పలువురు పరారు కాగా, 6 మంది పటుబడ్డారని, ఆ ప్రాంతంలో 16 ద్విచక్ర వాహనాలు, 5 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని, రూ. 55 వేల నగదును సీజ్ చేశామన్నారు.

జగనన్న రీ సర్వే తప్పుల తడక-కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర- పీలేరు : గత ప్రభుత్వంలో చేపట్టిన జగనన్న రీ సర్వే తప్పుల తడకగా మారిందని దాంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయనకు అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు అవకాశం ఇవ్వడంతో అన్నమయ్య జిల్లా పీలేరు నియోజక వర్గంలో 63 గ్రామాల్లో భూములు రీసర్వే చేయడంతో రైతులు తమ అవసరాలకు అప్పు తెచ్చుకోవాలన్న, అమ్ముకోవాలన్నా రిజిస్ట్రేషన్ జరగడం లేదన్నారు. అన్నమయ్య జిల్లాలో కూడా పలుచోట్ల అదే పరిస్థితి ఏర్పడిందని, జగనన్న రీ సర్వే రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు.మంత్రులు స్పందించి రైతులకు సమస్య పరిష్కార మార్గం చూపించి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

కోటపల్లి బాలుర పాఠశాలలో తాగునీటి సమస్య : ఏఐటీయూసీ

విశాలాంధ్ర- పీలేరు : మండలంలోని కోటపల్లె (యల మంద క్రాస్) బాలుర పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా అక్కడ త్రాగునీటి సమస్య అధికంగా ఉందని, యెప్పుడో యేసిన పాత బోరు వున్నా కూడా ప్రస్తుతానికి అది కూడా చెడిపోయి వుంది అని, దిక్కు తోచని పరిస్థితుల్లో పంచాయితీ నుంచీ వచ్చే నీళ్ళు పటుటకొని త్రాగాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని ఏఐటియూసి నియోజకవర్గ కార్యదర్శి కే.నరసింహులు ఒక ప్రకటనలో తెలియజేసారు. చెడిపోయిన పాత బోరు ను రిపేరు చేసి, లేదా కొత్త బోరును అయినా వేయించి విద్యార్థుల దాహార్తిని తీర్చాలని వారు అధికారులను కోరారు. అదే విధంగా అక్కడ పనిచేసే పీ.ఈ.టీ టీచర్ అక్కడ పనిచేసే కొంత మంది సిబ్బంది పై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్టు ఆమె పై ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఇలాంటి సమస్యలు మరోసారి పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోండి..సబ్ కలెక్టర్‌కు బిఎస్పీ వినతి

విశాలాంధ్ర- మదనపల్లె :భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాల్సిన విద్యార్థులను దుర్భాషలాడి ఇంటికి పంపించేసిన ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రబాబుపై చర్యలు తీసుకోవాలని గురువారం బిఎస్పీ నాయకులు సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా ఇన్చార్జ్ మిద్దేపల్లి బాలాజి మాట్లాడుతూ మదనపల్లె పట్టణం, మాయాబజార్ వివేకానంద హైస్కూల్లో చదువుతున్న పదిమంది 10వ తరగతి విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు రాజేం ద్రబాబు దుర్భాషలాడడం జరుగుతోందన్నారు. అతనిపైచర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ యూనియన్ లీడర్ శ్రీనాథ్, బిఎస్పీ శ్రేణులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల భవనాల నిర్మాణంలో అవకతవకలు

నిజ నిర్ధారణకు హౌస్ కమిటీ వేయాలి :అసెంబ్లీలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లె మెడికల్ కళాశాల భవనాల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని, నిజ నిర్ధారణకు హౌస్ కమిటీ వేయాలని గురువారం జరిగిన ఏపి అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఆ కమిటీలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కూడ వుండేలా చూడాలని, అప్పుడే భవన నిర్మాణంలో జరిగిన అవినీతిని వారు కూడా గుర్తించే అవకాశం వస్తుందని పేర్కొన్నారు. మదనపల్లి మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి ఇప్పటికి రూ. 65 కోట్లు నిధులు డ్రా చేశారని వెల్లడించారు.భవనాలు, నాణ్యత లోపాల కారణంగా పదేళ్ళలోనే కూలిపోయే ప్రమాదం ఉందని అసెంబ్లీ సాక్షిగా ఎండగట్టారు. దీనిపై హౌస్ కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయని విజ్ఞప్తి చేశారు.

నలుగురు ఫీల్డ్ అసిస్టెంట్లకు శాఖా పరమైన నోటీసులు

విశాలాంధ్ర- పెద్ద తిప్పసముద్రం: మండలంలోని నలుగురు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు శాఖపరమైన నోటీసులు జారీ చేసినట్లు ఇంచార్జ్ ఏపీవో సుధాకర్ తెలిపారు. ఏపిడి నందకుమార్ ఆదేశాల మేరకు సోకజ్ నోటీసులు జారీ చేసినట్లు అన్నారు. బుధవారం ఉపాధి కార్యాలయంలో ఏపీడి ఆధ్వర్యంలో ఉపాధి పనులపై రివ్యూ సమావేశం జరిగింది.

కార్మిక, ఉద్యోగ సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి : సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె:రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందిందని, అసెంబ్లీ సమావేశాల్లో కార్మిక, ఉద్యోగుల సమస్యలుపై చర్చించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు . ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ సమితి సమావేశం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో తిరుమల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ కార్మికులకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందారని ఆరోపించారు.రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం మానుకోవాలని, మదనపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రభుత్వమే నడపాలని, ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ఈనెల 22వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో కార్మిక వర్గం,పేద ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మిట్స్‌లో ఏఐసిటిఈ స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్

విశాలాంధ్ర-మదనపల్లె:మిట్స్‌లో విజయవంతంగా ఆల్ ఇండియా కౌన్సిల్ అఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఈ) స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్ ను నిర్వహించారు. వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి విద్యార్థులకు వేదికను అందించడం ద్వారా వారిలో ఆవిష్కరణ, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యమని యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా పరిశ్రమల నుంచి నిపుణులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఎస్. గోపాల కృష్ణన్ పాల్గొన్నారు.

మద్యం మత్తులో కసాయిగా మారిన తల్లి

విశాలాంధ్ర-మదనపల్లె : మద్యం మత్తులో కన్న తల్లి పేగు తెంచుకు పుట్టిన పిల్లలపై కసాయిలా ప్రవర్తిస్తోంది. మద్యానికి బానిసై ప్రతి రోజు నరకం చూపిస్తోంది. విసిగి పోయిన చిన్నారులు తల్లిని, తనకి మద్యం సరఫరా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.మదనపల్లె పట్టణం బాలాజీ నగర్ కు చెందిన లక్ష్మన్న, వాణి దంపతులకు పదవ తరగతి చదివే కిరణ్ కుమార్ (15) ఏడవ తరగతి చదివే రుషి (12) ఇద్దరు సంతానం. బుధవారం రాత్రి ఫుల్‌గా తాగి పిల్లలపై దాడి చేస్తుండటంతో అడ్డొచ్చిన వాణి తల్లి అనసూయను సైతం చితకబాదింది. దెబ్బలు తాళలేని చిన్నారులు ఇంటినుండీ భయంతో బయటికి పరుగులు తీశారు. అదే వీధిలోని మారెమ్మ గుడి వద్ద మాలలో ఉన్న ప్రదీప్, మోహన్ రాజ్ లు అడ్డుకోగా వాణి వారిపైకి కూడా యత్నించి మాలలు సైతం తెంపేసింది. ధీంతో వారు పిల్లల్ని, వారి అమ్మమ్మను ఆస్పత్రికి తరలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండో పట్టణ పోలీసులు విచారిస్తున్నారు.

మహిళ ఆరోగ్యంతోనే కుటుంబ ఆరోగ్యం

విశాలాంధ్ర -రామసముద్రం : మహిళల ఆరోగ్యంతోనే ఆ కుటుంబం కూడా నిత్యం ఆరోగ్యంగా ఉంటుందని అన్నమయ్య జిల్లా వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ నరసయ్య పేర్కొన్నారు గురువారం ఆయన రామసముద్రం మండలంలోని చెంబకూరు రామసముద్రం ప్రభుత్వ వైద్యశాలలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత ప్రతిష్టాత్మకంగా ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయని తెలిపారు. కొన్ని వైద్యశాలల్లో స్టాప్ నర్సుల కొరత ఉందని ప్రభుత్వం ఇప్పటికే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు కార్యక్రమంలో వైద్యాధికారి జాహ్నవి సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఐటీఐలో నాల్గో దఫా అడ్మిషన్లు

విశాలాంధ్ర-లింగాల: లింగాల ప్రభుత్వ ఐటీఐలో 2025-26 విద్యాసంవత్సరానికి గాను నాలుగవ దఫా అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 27 సాయంత్రం 5 గంటలలోపు ఐటిఐ. ఎన్ఐసి.ఇన్ వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 29న ఒరిజినల్ సర్టిఫికెట్లతో స్థానిక ఐటీఐ లో హాజరుకావాలని ప్రిన్సిపల్ ప్రసన్న రాణి తెలిపారు.

పంటలు పరిశీలన

విశాలాంధ్ర-ముద్దనూరు: మండలంలోని శెట్టివారిపల్లె గ్రామంలో నకిలీ మొక్కజొన్న విత్తనాల కొని నష్టపోయిన పంటలను శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీవల్లి, డాక్టర్ క్రిష్ణ ప్రియ పరిశీలించారు. సాగు చేసిన మొక్కజొన్న పంటను పరిశీలించి, కంకుల్లో గింజలను, నాణ్యతను పరిశీలించారు. నష్టపోయిన రైతులు వారితో మాట్లాడుతూ తాడిపత్రిలో ఓ దుకాణంలో కొనుగోలు చేసి విత్తనం సాగు చేశామని సకాలంలో సాగు చేసిన మొక్కజొన్న పంట సరిగా కంకి తీయక నాసి రకం కంకులు వచ్చి, నాణ్యమైన విత్తనాలు రాక పూర్తిగా దిగుబడులు తగ్గిపోయి, కష్ట పడి పంట పండించి ఆశించిన దిగుబడులు రాక ఆర్థికంగా నష్టపోయామని అధికారులకు తెలిపారు.కావున కంపెనీపై తగు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలనీ రైతులు అధికారులను కోరారు. త్వరలోనే తగిన నివేదికలు అందిస్తామని రైతులకు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ప్లాంట్ పెథాలజీ శాస్త్ర వేత్త డాక్టర్ మాధురి, సాయిల్ సైన్స్ విభాగపు శాస్త్రవేత్త డాక్టర్ యాస్మిన్, ఎడిఏ కె.రామ మోహన్ రెడ్డి, ఏఓ వెంకట క్రిష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వన సంరక్షణ మన రక్షణ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: వన సంరక్షణ మన రక్షణలో భాగంగా మన పెన్షన్స్ అసోసియేషన్, హరిత సైన్యం ఆధ్వ ర్యంలో పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల హరిత సైన్యం కలిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటించారు. కార్యక్రమంలో ఏపి రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి.నారాయణ రెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్షన్ అసోసియేషన్ కార్యవర్గము సభ్యులు పాల్గొన్నారు.

కడప టౌన్ నందు స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-కడప: జిల్లా యస్పి నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు, కడప టౌన్ డి యస్ పి ఏ. వెంకటేశ్వర్లు ఉత్తర్వుల ప్రకారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్.ఐ యు.వై జయరాములు దాడులు.. ద్విచక్ర వాహనాలకు కాలుష్య ప్రమాణాల నిబంధనలు ఉల్లంఘించి బుల్లెట్ వాహనాల సైలెన్సర్ లు మార్చి నడుపుతున్న వారికి జరిమానా విధించి బైక్ ల సైలెన్సర్ లను తీసివేయించిన ఎస్.ఐ..మరోసారి శబ్ద కాలుష్యం చేసే ఇతర సైలెన్సర్ లు వాడితే బైక్ సీజ్ చేస్తామని హెచ్చరిక. అలాగేయ్ మైనర్ డ్రైవింగ్ చేస్తున్న వారికి వారి పెద్దల సమక్షంలోలో కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానా విధించడమైనది.

జగన్ హయాంలో వైద్యకళాశాల పూర్తికాలేదు..

- వైద్యకళాశాలకు ఆస్పత్రికి తేడా తెలుసుకోకపోతే ఎలా..
- పేరుకే జగనన్న కాలనీలు, సౌకర్యాలు నిల్
- ఇంటి నిర్మాణం పేరిట రూ.35వేలు వసూలు
- ఇళ్ల నిర్మాణం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం
- టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: జగన్ హయాంలో పులివెందుల పట్టణంలో వైద్యకళాశాల పూర్తి కాలేదు.. వైద్యకళాశాలకు ఆస్పత్రికి తేడా తెలుసుకోకపోతే ఎలా.. పేరుకు మాత్రం జగనన్న కాలనీ.. సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేదు.. ఇంటి నిర్మాణం పేరిట ఒక్కో ఇంటికి రూ.35వేలు వసూలు చేశారు.. ఇళ్ల నిర్మాణం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి స్పష్టంచేశారు. పులివెందుల పట్టణ శివార్ల లోని జగనన్న కాలనీని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో కేవలం ఆస్పత్రి మాత్రమే నిర్మించారని, వైద్యకళాశాల అసంపూర్తిగా ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వం జగనన్న కాలనీలు ఏర్పటు చేస్తున్నామని బాహాటంగా చెప్పుకున్నా ఆ మేరకు సౌకర్యాలు కల్పించడంలో చేతులెత్తేశారన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఓటీఎస్ పేరిట ఒక్కో కుటుంబం నుంచి రూ.35వేలు ముక్కుపిండి వసూలు చేసి దోచుకున్నారని ఆరోపించారు. చివరకు మోసం చేసినట్లు లబ్దిదారులు గ్రహించారన్నారు. వైసిపి ప్రభుత్వం ఓడిపోయిన తర్వాత అక్కడ ఉన్న సామాగ్రిని ఎత్తుకెళ్లారని ఆరోపించారు. అనంత జిల్లా రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి చెందిన కంపెనీలు ఇళు నిర్మిస్తామని నమ్మబలికి మోసం చేశారని వెల్లడించారు. కనీసం 25శాతం కూడా ఇంటి నిర్మాణాలు పూర్తిచేయలేదని తెలిపారు.

ఇంటి నిర్మాణాలను పూర్తిచేస్తా

జగన్ హయాంలో అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణాలను కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందని బిటెక్ రవి హామీనిచ్చారు. బాధితులకు న్యాయం జరిగే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే తమ ధ్యేయమని వెల్లడించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రిబుల్ఐటీలో శుభ్రత-పరిశుభ్రత

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి మండలం ఇడుపులపాయ ట్రిపుల్ఐటీలో గురువారం శుభ్రత-పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఆ ప్రాంతంలో పిచ్చిమొక్కలను ఏరివేశారు. ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. వాలంటీర్ల కృషిని ప్రశంసిస్తూ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.క్యాంపస్ డైరెక్టర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శుభ్రత కార్యక్రమాన్ని అభినందించి,వాలంటీర్ల సేవాభావాన్ని ప్రశంసించారు. పరిశుభ్రత పర్యావరణ సంరక్షణకు, ఆరోగ్యకరమైన జీవనానికి ఎంతో అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి వ్యాధులు దరిచేరవని వారు వెల్లడించారు. కోఆర్డినేటర్లు గోవర్ధన్, సుబ్బరాయుడు, తిరుపతిరెడ్డి, దీప్తి పాల్గొన్నారు.

ప్రజా దర్బార్ నిర్వహించిన కడప ఎంపీ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప ఎంపీ అవినాష్ రెడ్డి గురువారం ప్రజా దర్బార్ నగరంలోని అలంఖాన్ పల్లెలో ఉన్న ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యంమన్నారు. ప్రజా సమస్యల కోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి సంబంధిత అధికారులకు బదిలీ చేస్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులు పరిశీలించి వినతులు అందించిన ప్రజలకు సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాషా, కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, జెడ్పీ చైర్మన్ శ్రీ రామ్ గోవింద్‌రెడ్డి, కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, స్థానిక పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

సిద్ధవటం అడవిలో రహదారి బ్రిడ్జికి మోక్షం ఎప్పుడో

విశాలాంధ్ర-అట్లూరు: బద్వేల్- కడప ప్రధాన రహదారి సిద్ధవటం సమీపంలో ఇటీవల వర్షాలకు కూలిపోయిన రహదారి బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేపట్టాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నాగ దాసరి ఇమ్మానుయేలు అన్నారు.గురువారం దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రతినిధి బృందం పరిశీలించడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కడప బద్వేలు రహదారి ఇటీవల వర్షాల కారణంగా సిద్ధవటం అడవి ప్రాంతంలో రహదారిలో ఉన్న బ్రిడ్జి కూలిపోయింది. ఇప్పటికీ రెండు నెలలు అయినా కూడా సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ రహదారిలో కడప నుంచి ఇటు బద్వేలు కలసపాడు, గిద్దలూరు, నెల్లూరు, విజయవాడకు, అటు బద్వేలు ప్రాంతం నుంచి కడప తిరుపతికి అధిక సంఖ్యలో ప్రయాణాలు రద్దీగా జరుగుతుంటాయి. ఈ దారిన ప్రతిరోజు అధికారులు తిరుగుతుంటారు. అయినప్పటికీ ఇప్పటికీ కూడా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తొందరగా వెంటనే ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని, ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఆయన అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి పడిగ వెంకటరమణ నాయకులు బ్రహ్మయ్య శీను విబిరం ప్రసాదు కొరియన్ ప్రసాదు రామ కృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డంతా బురదమయం

- అవస్థ పడుతున్న గ్రామస్తులు



విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని వీరబ్రహ్మేంద్ర నగర్ రోడ్డు ఉండడంతో పాటు వర్షం వచ్చిన రోడ్డంత బురదమయం గ్రామాలలోకి వెళ్లాలన్న గ్రామస్తులు అవస్థలు పడుతున్నారని ఎమ్మెల్యే మా రోడ్డు దుస్థితిని చూసి మాపై కనికరించి మా గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని వీరబ్రహ్మేంద్ర నగర్ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.మండల కేంద్రానికి కూత వేటు దూరములో ఉన్న ఈ నగరవాసులు బ్రహ్మం సాగర్‌లో ముంపుకు గురైన మునకవాసులు. వీరు మనకకు గురికావడంతో మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర నగర్ అనే కాలనీ ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ నగర్లో దాదాపు 70 కుటుంబాలు ఉన్నాయి. మండల కేంద్రం నుంచి వీరి గ్రామానికి వెళ్లాలంటే సరైన రోడ్డు లేక పెద్దలు పిల్లలు నాన అవస్థలకు గురవుతున్నారు. అక్కడ నుంచి ప్రతినిత్యం మండల కేంద్రానికి రావలసి ఉంటుంది.వీరికి సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ప్రతినిత్యం తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్పందించి వీరికి సరైన రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సమస్యలను అసెంబ్లీ దృష్టికి తెచ్చి పరిష్కరించుకుందాం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సూచించారు. గురువారం అమరావతిలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ రాష్ట్ర పౌరసర ఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన శాసనసభ పక్షా ప్రత్యేక కార్యాలయంలో జరిగిన శాసనసభ్యుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా నియోజక వర్గాలలోని ప్రధాన సమస్యలను అసెంబ్లీ సమావేశాల దృష్టికి తెచ్చి పరిష్కరించుకుందాం అని జనసేనపార్టీ శాసనసభ్యులకు సూచించారు. అరాచక వైసిపి పాలనలో జరిగిన ప్రజా వ్యతిరేక,అవినీతి అక్రమాలపై నిలదీయాలని సూచించారు.రైల్వే కోడూరు నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు కీలక సమస్యలను శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ దృష్టికి తీసుకుపోయి వివరించారు.

పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-రాజంపేట: మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు చేపడుతున్నారు. గురువారం విశాలాంధ్ర దినపత్రికలో దోమలు దండయాత్ర.. విజృంభిస్తున్న విష జ్వరాలు అనే కథనం వెలువడింది. ఈ కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు అన్ని వార్డుల్లో తిరుగుతూ దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టారు. అంతేకాకుండా డ్రైనేజీ కాలవల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలను చేపడుతున్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేట మండల పరిధిలోని మిట్టమీద పల్లె గ్రామ శివారులో గురువారం గుట్టపైన నిల్వ ఉంచిన 250 బస్తాల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఇన్ఫోస్మెంట్ డిటి రవికుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం అక్రమంగా తరలించరాదన్నారు. అక్రమంగా ప్రభుత్వ బియ్యం తరలించడం నేరమని తరలించే వారిపై కఠినమైన చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. పట్టుబడ్డ బియ్యాన్ని రాజంపేట డిపోకు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.